క్లుప్తంగా

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో ఈ నెల 16న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి కోరారు. డిచ్‌పల్లి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు గజవాడ జైపాల్, దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండకృష్ణ, సాయిలు, నర్సయ్య, నీరడిపద్మారావు, అంజయ్య, అమీర్, యూసుఫ్, అజహర్, శంకర్, రాథోడ్ సూదం, ప్రమోద్, నయీం, రామకృష్ణ, రవికిరణ్, పాషా,అంబర్‌సింగ్,గంగాదాస్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ విజయానికి కృషి చేయాలి

సిరికొండ: బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ నాయకులు కోరారు. మండలంలోని తూంపల్లి గ్రామంలో మంగళవారం పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిస్తు బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేయించేలా చూడాలని నాయకులు కోరారు. ఎంపీపీ సంగీత రాజేందర్, జెడ్పీటీసీ మాన్‌సింగ్, వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచ్ బాలమణి మల్లేష్, మహేందర్, గౌస్, సొసైటీ చైర్మన్ రాములు నాయక్, ఎంపీటీసీ లింగం ఉన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు



సిరికొండ: మండల కేంద్రంలోని సహకార సంఘంలో మంగళవారం సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సహకార జెండాను సీఈవో మహ్మద్ అలీ ఎగురవేశారు. సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, తాళ్లరామడుగు సర్పంచ్ లక్ష్మీనర్సయ్య, మైలారం ఎంపీటీసీ సతీష్, డైరెక్టర్లు గంగాధర్, లింగం, సిబ్బంది రాజారెడ్డి, భూపతిరెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతు పార్టీ గ్యారంటీ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భూపతిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు నవీన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, భానుచందర్, మోహన్, అఖిల్, భాస్కర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజుల వసూలు సరికాదు

నిజామాబాద్‌అర్బన్: డిగ్రీ కళాశాలలు విద్యార్థుల నుంచి అధికంగా పరీక్ష ఫీజులు వసూలు చేయడం సరికాదని, సంబంధిత కళాశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు అన్నారు. నగరంలోని ఏబీవీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

అప్పుల తెలంగాణగా మార్చారు

ఖలీల్‌వాడి: తెలంగాణ సంపాదనంతా ఇతర రాష్ట్రాల్లో బీఆర్‌ఎస్ ప్రచారం కోసం ఖర్చుపెట్టి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

బాజిరెడ్డి గెలవాలని పూజలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్ 1,11,111 ఓట్ల మెజార్టీతో గెలుపొందాలని మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమలలో బహుజన నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం మంచిప్ప గ్రామంలో బహుజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. నాయకులు నరాల సుధాకర్, మధుసూదన్, భోజరెడ్డి, ఒడ్డెన్న, సర్పంచ్ సిద్ధార్థ, ఉపసర్పంచ్ జగదీష్, అజీమ్, శ్రీనివాస్, సాయిరెడ్డి, మైసయ్య, నవీన్, సాగర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని హమాల్‌వాడి, సుభాష్‌నగర్, పాముల బస్తీలో మంగళవారం బీఆర్‌ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గణేష్ బిగాలను గెలిపించాలని ప్రజలను కోరారు. మేయర్ నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, విశాలినిరెడ్డి, ఎర్రం గంగాధర్, బొబ్బిలి మురళి, నర్సింహా, కొండపాక రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



గాయత్రినగర్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు..



ధర్పల్లిలో నెహ్రూ విగ్రహానికి పూలమాల వేస్తున్న నేతలు..



సిరికొండలో..



మంచిప్పలో..



నగరంలోని ఇంద్రాణి పాఠశాలలో మహనీయుల వేషధారణలో విద్యార్థులు

దివంగత ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూళ్లలో విద్యార్థులు మహనీయుల వేషధారణలో అలరించారు. - సాక్షి నెట్‌వర్క్



శ్రీచైతన్య స్కూల్‌లో..



రెయిన్‌బో స్కూల్‌లో..





డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న రసూల్‌బీ.. నగరంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించాలి

- రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



గణపతి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న బాజిరెడ్డి, కుటుంబసభ్యులు



పడకల్‌లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు బోనాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

జక్రాన్‌పల్లి: రూరల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే మరోసారి తనను ఆశీర్వదించాలని నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు. మండలంలోని చాంద్‌మియాబాగ్, పడకల్, మనోహరాబాద్, తొర్లికొండ, సంతోష్‌నగర్, కొలిప్యాక్, చింతలూర్, కలిగోట్, జక్రాన్‌పల్లి, వివేక్‌నగర్ తండాల్లో మంగళవారం ఆయన మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని మహిళలు మంగళహారతులు, బోనాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పడకల్‌లో 80 శాతం మెజారిటీ వస్తే 44వ నెంబర్ జాతీయ రహదారి నుంచి పడకల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. దర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ విమల రాజు, జెడ్పీటీసీ తనుజాశ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, బోజన్న, శ్రీనివాస్, హరిత, మైదం రాజన్న, సర్పంచ్‌లు పుప్పాల శ్రీనివాస్, గంగు బాలయ్య, చేతన విజయ్‌రెడ్డి, సుకన్య ప్రసాద్, చంద్రకళా, బాల్‌కిషన్, గంగాధర్, జయగిరిధర్‌గౌడ్, గంగారెడ్డి, పద్మ, మరియా సతీష్ ఉన్నారు.

గణపతి ఆలయంలో బాజిరెడ్డి పూజలు..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాజిరెడ్డి కుటుంబసభ్యులను వేదపండితులు ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, నుడా చైర్మన్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పాల్గొన్నారు.

సమస్యలు తీరాలంటే కాంగ్రెస్ రావాలి





చాయ్ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ.. నెహ్రూ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

ఖలీల్‌వాడి: నగరంలో ప్రజల సమస్యలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని చంద్రశేఖర్‌కాలనీలో మంగళవారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. బట్టలు ఇస్త్రీ చేస్తూ.. చాయ్ చేస్తూ ప్రజలను పలకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర పరిస్థితి మారలేదన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను కాలనీవాసులకు వివరించారు. నాయకులు తాహెర్‌బిన్ హందన్, గడుగు గంగాధర్, ఆకుల లలిత, ధర్మపురి సంజయ్, కేశవేణు, విపుల్, వేణు, స్వామిగౌడ్, సబర్, నూర్, ప్రవీణ్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, ప్రకాష్ గౌడ్, తతిదరులు పాల్గొన్నారు.

నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో మంగళవారం నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ అభ్యర్థి షబ్బీర్‌అలీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే వారికే మా ఓటు

నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సారంగాపూర్ చక్కెర కర్మాగారాన్ని తెరిపించే వారికే తమ ఓటు వేస్తామని చక్కెర కర్మాగార పరిరక్షణ కమిటీ చెర్మన్ కొండెల సాయిరెడ్డి పేర్కొన్నారు. సారంగాపూర్ చక్కెర కర్మాగారం నుంచి మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు చైతన్య యాత్ర ప్రాంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా చక్కెర కర్మాగారాన్ని ఎవరైతే ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన వారికి కిసాన్ సంఘ్ పరివార్, కర్మగార పరిరక్షణ కమిటీ నాయకుల మద్దతు ఉంటుదన్నారు. యాత్రకు అనుమతి తీసుకోలేదని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో యాత్ర ప్రారంభించడానికి కొంత అలస్యం అయింది. అంతకుముందు స్థానిక రామాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

- కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని అన్ని వర్గాలను సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తుందని నిజామాబాద్ రూరల్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి అన్నారు. మోపాల్, డిచ్‌పల్లి, నిజామాబాద్ రూరల్ మండలాల్లోని ఆయా గ్రామాల గంగపుత్ర సంఘ సభ్యులు దాదాపు 500మంది మంగళవారం భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయనకు చేపలు, వలను గంగపుత్రులు బహుకరించారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని, కాంగ్రెస్‌కు భారీ విజయం తథ్యమన్నారు. గంగపుత్ర అభివృద్ధి కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కస్పా శ్రీనివాస్, బాలయ్య, గోపి, నారాయణస్వామి, మోహన్ పాల్గొన్నారు.

పలుగ్రామాల్లో ఎన్నికల ప్రచారం..

ఇందల్వాయి: మండలంలోని మల్లాపూర్, లోలం, ఎల్లారెడ్డిపల్లె, అన్సాన్‌పల్లి, గౌరారం, తిర్మన్‌పల్లి తదితర గ్రామాల్లో భూపతిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డొంకల్‌లో భూపతిరెడ్డికి మద్దతుగా ప్రొఫెసర్ కోదండరాం ప్రచారం నిర్వహించారు.

సాహసోపేత నిర్ణయాలు బీజేపీతోనే సాధ్యం





నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా.. సమావేశంలో మాట్లాడుతూ..

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: ప్రధాని నరేంద్రమోదీ పదేళ్ల పాలనలో అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని, ముఖ్యంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం బీజేపీతోనే సాధ్యమైందని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని హమాల్‌వాడిలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ కమలంపువ్వు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధి ఎజెండాతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధిపై ప్రత్యేక దృష్టిసారిస్తుందని తెలిపారు. డివిజన్లలో పర్యటిస్తున్న సమయంలో అన్నివర్గాల ప్రజల నుంచి ఆదరణ వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు, మహిళలు వచ్చి స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు. కార్పొరేటర్ మాస్టర్ శంకర్, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, మురళీ, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం..

సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్‌లోని విజయలక్ష్మీగార్డెన్స్‌లో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ పాల్గొని మాట్లాడారు. తన గురువు కంఠం అయ్యవారు లేని లోటు బాధాకరమని, చివరి శ్వాసవరకూ ఆయనను మర్చిపోనన్నారు. బ్రాహ్మణులకు చేసిందేమీలేదన్నారు. బీజేపీ అండగా ఉంటుందన్నారు. అలాగే నగరంలోని ఎల్లమ్మగుట్ట మెడికల్ అసోసియేషన్ హాల్‌లో నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బ్రాహ్మణులు, నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లు నగరాభివృద్ధికి కృషి చేశా



ముజాహిద్‌నగర్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న బిగాల గణేశ్‌గుప్తా

- అర్బన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరం 60 ఏళ్ల వెనుక ఉంటే 9ఏళ్లలో అభివృద్ధి చేసి చూపించామని బీఆర్‌ఎస్ అర్బన్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని ఖిల్లా రోడ్డు, హమ్మీకాలనీ, ముజాహిద్ నగర్‌లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించి, మాట్లాడారు. మైనారిటీల సంక్షేమంలో భాగంగా నగరంలో 8 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఉచితంగా విద్య అందిస్తున్నామన్నారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రెడ్కో మాజీ చైర్మన్ అలీం, మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, అబ్దుల్ ఖుద్దుస్, బబ్లూ ఖాన్, కరీముద్దీన్ కమల్, ఫయాజ్, అమర్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం అరే కటిక సంఘం జిల్లా నాయకులు జమాల్‌పూర్ రమేష్, సంఘ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా గులాబికండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జమాల్‌పూర్ గణేష్, అంకర్ శ్రీనివాస్, ఆనంద్, ఓం ప్రకాష్, శివాజీ, మహేష్, శ్రీనివాస్, కోమల్, గజిబిన్కార్ శ్రీనివాస్, కిరణ్, సత్యప్రకాష్, రాజు, రవి ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,700	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,887	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సుడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	50	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-10.30,1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	మా ఊరి పొలిమేర-2(తెలుగు)- 10.40, 4.45,7.30
	జపాన్(తెలుగు)-1.15
	కోడాకోలా(తెలుగు)- 10.30
స్క్రీన్-3	జపాన్(తెలుగు)-10.20,7.30
	జిగర్ తండా-1.20,10.30
	టైగర్-3(హిందీ)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ద మార్వెల్స్(తెలుగు)-10.10
	ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 10.50
	జపాన్(తెలుగు)-12.45 7.30
	టైగర్-3(హిందీ)-4.05
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-10.00,1.25,7.25, 10.50 - ది మార్వెల్స్(ఇంగ్లీష్)-4.50
స్క్రీన్-3	టైగర్-3(తెలుగు)-10.15
	జిగర్‌తండ(తెలుగు)-1.40,10.40
	దీపావళి(తెలుగు)-5.15
	కోడా కోలా(తెలుగు)-8.00
స్క్రీన్-4	మా ఊరి పొలిమేర(తెలుగు)-10.35, 1.25,7.40,10.30
	టైగర్-3(తెలుగు)-4.15 10.30
దేవి	జపాన్(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	జిగర్ తండ(తెలుగు)

సంక్షిప్తం

విద్యార్థులకు విద్య సామగ్రి అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని శంకర్ భవన్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెన్నులు, బుక్కులు, బిస్కెట్లు అందజేశారు. శ్రీనివాస్, రామ్మోహన్‌రావు, దయాకర్, రాజశేఖర్, రమేష్, శేఖర్, నగేష్ పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: నాగారం 300 క్వార్టర్స్‌లోని జీపీఎస్ జండాగల్లి పాఠశాల హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నేషనల్ బిల్డర్ అవార్డును ప్రదానం చేశారు. అలాగే పాఠశాలకు విద్యా సామగ్రి అందజేశారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. సుజాత పాండు, సులోచన, స్రవంతి చిద్రవార్, నందిని గిల్డా ప్రేమలత, రజిని, మానస ఉన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలోని నిరుపేద మహిళ రాధ అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నారు. దీంతో మంగళవారం బాధిత మహిళకు ఎస్వై ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ అందించారు. సుధాకర్, నర్సింలు, గణేష్, అభి, అనిల్ పాల్గొన్నారు.

షుగర్ వ్యాధిపై అవగాహన

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మంగళవారం ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా షుగర్ వ్యాధిపై వాకర్స్‌కు అవగాహన కల్పించారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డా. నీలి రాంచందర్, జలగం తిరుపతిరావు పాల్గొని, మాట్లాడారు. అలాగే ఖానాపూర్ కాలుర్ గ్రామానికి చెందిన జాతీయ అథ్లెటిక్, విద్యార్థి గరిపల్లి అజయ్ కుమార్‌కు ఐఎంఏ సహకారంతో రూ. 25000 ఆర్థిక సాయం అందజేశారు.

పాఠశాల పరిశీలన

నిజామాబాద్‌రూరల్: రూరల్ మండలంలోని గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డీఈవో దుర్గాప్రసాద్ పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. హెచ్‌ఎం శకుంతలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా గోవర్ధన పూజ



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ గోవర్ధన పూజ వైభవంగా నిర్వహించారు. ఇస్కాన్ కంఠేశ్వర్ నిర్వాహకుడు రామానందరాయ్ ఆధ్వర్యంలో అన్నకూట్, కీర్తనలు, గోవర్ధన కథ, గోవర్ధన హారతి, దామోదర దీప్‌దాన్, మహా ప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. శ్రీ కృష్ణ గీతాలపై భక్తులు, చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఇస్కాన్ నిర్వాహకులు భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.